https://www.telugudesam.org



# చైతన్యరథం



## ఐఏఎస్‌ల కన్ఫర్మేషన్ ప్రక్రియ వాయిదా వేయాలి



# పోస్టల్ బ్యాలెట్లతో జగన్ శిబిరంలో కలవరం

- అత్యధికంగా ఈ ఎన్నికల్లో 5,39,189 పోస్టల్ బ్యాలెట్లు
- గతం కంటే 234 శాతం ఎక్కువ పోలింగ్
- టీడీపీ డిమాండ్
- 80 శాతం ఓటింగ్ టీడీపీకి అనుకూలం
- జగన్ శిబిరం కుట్ర
- టీడీపీ ప్రణాళికలు





## ఈవీఎం విధ్వంసం.. దేనికి సంకేతం? 2



## 6 వరకు నరసరావుపేటలోనే ఉండాలి



## జగన్‌కి వ్యతిరేకంగా నిశ్శబ్ద ప్రజావిప్లవం



చంద్రబాబు ఫోన్

20 ఏళ్లుగా మారణహోమం సాగిస్తున్నారు: లోకేష్

# పోస్టల్ బ్యాలెట్లతో జగన్ శిబిరంలో కలవరం

- అత్యధికంగా ఈ ఎన్నికల్లో 5,39,189 పోస్టల్ బ్యాలెట్లు
- గత ఎన్నికల కంటే 234 శాతం ఎక్కువ పోలింగ్
- పటిష్టమైన లెక్కింపు ఏర్పాట్లకు టీడీపీ డిమాండ్
- 80 శాతం ఓటింగ్ టీడీపీకి అనుకూలం
- తొలిరౌండ్ల లెక్కింపు, పోటాపోటీ స్థానాల ఫలితాలపై ప్రభావం
- లెక్కింపులో అవకతవకలకు జగన్ శిబిరం కుట్ర
- పక్కాగా ఎదుర్కొనడానికి టీడీపీ ప్రణాళికలు



అమరావతి (చైతన్య రథం): ఓట్ల లెక్కింపు తేదీ (జూన్ 4) సమీపిస్తున్న కొద్దీ సీఎం జగన్మోహన్ రెడ్డి, అనుచరగణం ఆందోళనకు గురౌతున్నారు. జగన్‌రెడ్డి సన్నిహితుడు, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పోలింగ్ బూత్‌లోకి తెగబడి ఈవీఎంను ధ్వంసం చేసిన ఘటనతో.. వైసీపీ దురాగతంపై రాష్ట్ర ప్రజలు రగులుతున్నారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి, అధికార వైసీపీపట్ల ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకతకు.. ఈ ఉదంతం అగ్నికి ఆజ్యం పోసేదే. ఓట్ల కౌటింగ్‌కు రాజకీయపక్షాలు సమాయత్తమవుతున్న తరుణంలో 'పిన్నెల్లి విధ్వంసక చర్య' జగన్‌రెడ్డిపట్ల నెలకొన్న వ్యతిరేకతను మరింత తీవ్రం చేయడం ఖాయమన్న అంచనాలు వినిపిస్తున్నాయి.

## పోస్టల్ బ్యాలెట్లతో వైసీపీ కలవరం

2019 ఎన్నికల్లో దాదాపు 2 లక్షల 30 వేల పోస్టల్ బ్యాలెట్లు నమోదయ్యాయి. ఈ ఎన్నికల్లో అ సంఖ్య రెట్టింపును దాటింది. తాజా సమాచారం ప్రకారం 5 లక్షల 39 వేల పోస్టల్ బ్యాలెట్లు నమోదయ్యాయి. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు వ్యతిరేకంగా జగన్ సర్కారు చేపట్టిన చర్యల కారణంగా ఆయా వర్గాల్లో తీవ్ర ప్రభుత్వ వ్యతిరేకత నెలకొన్నది అనేసంగతి నిర్వివాదాంశం. నమోదైన పోస్టల్ బ్యాలెట్లలో కనీసంగా 80శాతం ప్రతిపక్ష కూటమికి అనుకూలంగా పడ్డాయని రాజకీయ పరిశీలకుల అభిప్రాయం. ఈ పరిణామం జగన్‌రెడ్డి శిబిరాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. మాచర్లలో పిన్నెల్లి విధ్వంసంతో వైసీపీ మూటగట్టుకున్న వ్యతిరేకతకు పోస్టల్ బ్యాలెట్ల లెక్క మరింత ఆజ్యం పోస్తోంది.

## పోస్టల్ బ్యాలెట్ల ప్రాధాన్యత

కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు... మొదటిగా పోస్టల్ బ్యాలెట్లే లెక్కించాలి. దీని ఆధారంగానే ఓటింగ్ ట్రెండ్ అంచనాలు విడుదలవుతాయి. తీవ్ర ప్రజావ్యతిరేకతను మూటగట్టుకున్న జగన్‌రెడ్డికి ఈ ఎన్నికల్లో ఓటమి తప్పదని తెలిసినా... కౌంటింగ్ రోజున ఏజెంట్లు నిలబడతారో లేదో తెలీని సందిగ్ధం వెంటాడుతోంది. జగన్‌రెడ్డి, ఆయన భక్తగణం పదేపదే గెలుపు మాట వినిపిస్తుండటానికి కారణం.. కౌంటింగ్ ఏజెంట్లలో ధైర్యం నూరిపోయడానికే. ఆరంభంలో కౌంటింగ్ ఏజెంట్లు నిలబడినా.. ఓట్ల లెక్కింపు సరళిని బట్టి వైసీపీ ఓటమి ఖరారైతే, కౌంటింగ్ ఏజెంట్లు లెక్కింపు కేంద్రాలను విడిచిపెట్టే పరిస్థితి ఏర్పడుతుంది. ఇలాంటి ప్రతికూల పరిస్థితులను ఎదుర్కోడానికే.. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపులో అవకతవకలకు జగన్‌రెడ్డి బృందం, వైసీపీకి సహకరిస్తున్న ఎన్నికల అధికారులు కుట్ర పన్నుతున్నట్లు సమాచారం.

## పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపుపై దృష్టి పెట్టిన టీడీపీ

మొత్తం నమోదైన పోస్టల్ బ్యాలెట్ల గురించి సరైన, సమగ్రమైన సమాచారం లభ్యం కాకపోవడంపట్ల తెలుగుదేశం పార్టీ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. ఓట్ల లెక్కింపు తేదీ దగ్గరపడుతున్నా... ఇప్పటి వరకు రాష్ట్ర ఎన్నికల యంత్రాంగం ఎన్నికల విధుల్లో ఉన్న ఎంతమంది ప్రభుత్వోద్యోగులకు పోస్టల్ బ్యాలెట్లు అందజేసింది? వాటిలో పోలైనవి ఎన్ని, శాసనసభ మరియు లోక్‌సభ నియోజకవర్గాల వారీగా నమోదైన పోస్టల్ బ్యాలెట్లు ఎన్ని? అనే సమాచారాన్ని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఇంతవరకు బహిర్గతం చేయలేదు.

ఈ విషయంపై టీడీపీ సీఈవోకు పలు లేఖలు రాసింది. అయినా సరైన స్పందన లేదు. ఈ కీలక సమాచారం లేకుండా నియోజకవర్గాల వారీగా వివిధ పార్టీలకు లభించిన ఓట్లను ఏవిధంగా లెక్కిస్తారని టీడీపీ ప్రశ్నిస్తోంది.

## పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు నియమాలు

కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు... లెక్కింపు కేంద్రాల్లో ప్రతి 500 పోస్టల్ బ్యాలెట్లకు ఒక కౌటింగ్ టేబుల్ ఏర్పాటు చేయాలి. ప్రతి టేబుల్ వద్ద వివిధ పార్టీల కౌంటింగ్ ఏజెంట్లు ఉంటారు. జిల్లాల నుంచి వచ్చిన తాజా సమాచారం ప్రకారం 5,39,189 పోస్టల్ బ్యాలెట్లు నమోదయ్యాయి. ఈమేరకు సగటున ప్రతి లోక్‌సభ నియోజకవర్గానికి 21,567 పోస్టల్ బ్యాలెట్లు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3,081 పోస్టల్ బ్యాలెట్లు నమోదయ్యాయి.

ఈసీ నిబంధన ప్రకారం ప్రతి లోక్‌సభ నియోజకవర్గ పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల లెక్కింపు 43 టేబుళ్లు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 6 టేబుళ్లు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.

ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు రాష్ట్ర ఎన్నికల యంత్రాంగం దీనికి అనుగుణంగా ఏర్పాట్లు చేయడం లేదు. శ్రీకాకుళం లోక్‌సభ నియోజకవర్గంలో అత్యధికంగా 38,865 పోస్టల్ బ్యాలెట్లు, నంద్యాలలో 25,283, కడపలో 24,918, అత్యల్పంగా నరసాపురంలో 15,320 పోస్టల్ బ్యాలెట్లు నమోదైనట్లు సమాచారం.

పోస్టల్ బ్యాలెట్ లెక్కింపునకు సంబంధించి ఇప్పటివరకు అందిన సమాచారాన్ని బట్టి... రాష్ట్ర ఎన్నికల యంత్రాంగం పలుచోట్ల 1,000 నుంచి 1,800 పోస్టల్ బ్యాలెట్లకు ఒక టేబుల్ చొప్పున ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు ప్రయాసతో కూడిన ప్రక్రియ. పోస్టల్ బ్యాలెట్ కవర్లను తెరచి మొదట ఉద్యోగులు ఇచ్చిన డిక్లరేషన్‌ను పరిశీలించాలి. డిక్లరేషన్ ఫామ్‌లో పొందుపర్చిన సమాచారం సరిగ్గా ఉందో లేదో పరిశీలించాలి. పూర్తి సమాచారం లేని ఓట్లు చెల్లవు. తర్వాత లోపలున్న మరో చిన్న కవర్‌ను ఓపెన్ చేసి డిక్లరేషన్ ఫామ్‌లో ఇచ్చిన ఓటర్ నెంబరు, బ్యాలెట్ పేపర్‌పై ఉన్న నెంబర్లు ఒకేరకంగా ఉన్నాయా? లేదా? పరిశీలించాలి. తర్వాత ప్రతి బ్యాలెట్‌పై ఎన్నికల అధికారి సంతకంతోపాటు, అధికారిక ముద్ర వేశారా? లేదా? అనేదీ పరిశీలించాలి. ఇంత పరిశీలన సమయంతో కూడుకున్న పని.

ఒక్కొక్క పోస్టల్ బ్యాలెట్‌ను క్షుణ్ణంగా పరిశీలించడానికి కనీసం నిమిషం పడుతుందని ఓట్ల లెక్కింపు అనుభవమున్న అధికారులు చెబుతున్నారు. కనుకనే... ఈసీ ప్రతి 500 పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపుకు ఒక టేబుల్ ఉండాలని నిర్ధారించింది. రాష్ట్ర ఎన్నికల యంత్రాంగం దీనికి విరుద్ధంగా వ్యవరించడంపట్ల టీడీపీ తీవ్ర అక్షేపణ తెలిపి... ఈసీ నిబంధనల మేరకు ఏర్పాట్లు చేయాలని శుక్రవారం సైతం డిమాండ్ చేసింది. అలా చేయకపోతే పోస్టల్ బ్యాలెట్ లెక్కింపులో తీవ్ర జాప్యం జరిగే అవకాశముంది.

ప్రభుత్వ ఉద్యోగులు వినియోగించుకున్న పోస్టల్ బ్యాలెట్లపై రిటర్నింగ్ అధికారి సంతకం, సీల్, డిక్లరేషన్‌లపై గెజిటెడ్ అధికారి సంతకం, సీల్ లేకపోయిన (అది ప్రభుత్వోద్యోగుల తప్పు కాదు కనుక) పోస్టల్ బ్యాలెట్లనూ లెక్కించాలని తెలుగుదేశం డిమాండ్ చేసింది.

పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపుకు సరిపడా టేబుళ్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని, లెక్కించిన ఓట్లను ఎవరూ ధ్వంసం చేయకుండా తగు రక్షణ ఏర్పాట్లు చేయాలని టీడీపీ డిమాండ్ చేసింది.

ఓటింగ్ పోటాపోటీగా జరిగి, తక్కువ ఓట్లతో గెలుపోటములు నిర్ణయించబడే నియోజకవర్గాల్లో భారీగా పోలైన పోస్టల్ బ్యాలెట్లు ఫలితాలను ప్రభావితం చేసే అవకాశమున్నందున ఈ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్లకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది.

# ఈవీఎం విధ్వంసం.. దేనికి సంకేతం?



గత 20 ఏళ్లపాటు ఎమ్మెల్యేగా దాడులు, దౌర్జన్యాలు, దోపిడీలు, అక్రమాలతో నేరమయ సామ్రాజ్యాన్ని స్థాపించి, అధికార యంత్రాంగం అండదండలతో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాచర్ల నియంతలా వ్యవహరించారు. తనను ప్రశ్నించే ప్రతిపక్ష నేతలు, ప్రజలను ఊచకోత కోశారు. 20ఏళ్లపాటు మాచర్లలో కొనసాగిన అరాచక ధోరణికి వ్యతిరేకంగా ప్రజలు ఈ ఎన్నికల్లో ధైర్యం కూడగట్టుకుని పిన్నెల్లికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు. ఇది గ్రహించిన పిన్నెల్లి... తాను ఓడిపోతున్నానన్న భయంతో విపక్షాల ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసే తీవ్ర ప్రయత్నం చేసినా ఫలించలేదు. ఈ కారణంచేతనే పిన్నెల్లి పాల్వాయి గేట్ బూత్‌లోకి వైసీపీ రౌడీ మూకలతో తెగబడి పోలింగ్ బూత్ అధికారుల సమక్షంలోనే ఈవీఎంను ధ్వంసం చేశారు.

## పిన్నెల్లికి వ్యతిరేకంగా భారీ ఓటింగ్

పిన్నెల్లి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం)ను ధ్వంసం చేసినప్పుడు దానికి అనుబంధంగావున్న వీవీ ప్యాట్ స్లిప్‌లు బయటపడ్డాయి. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరలైంది. ఓటర్లు ఏ పార్టీకి ఓటేశారన్నది స్లిప్‌ల ద్వారా తెలుస్తుంది. ఈవిధంగా బయటపడ్డ వీవీ ప్యాట్ స్లిప్‌లలో... వైసీపీ అభ్యర్థి పిన్నెల్లికి ఆరు ఓట్లే పడగా, తెలుగుదేశం అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డికి 24 ఓట్లు పడినట్లు నెటిజన్లు లెక్కించారు. దీంతో మాచర్లలో పిన్నెల్లి ఎంత వ్యతిరేకతను మూటకట్టుకున్నారో స్పష్టమైంది. పోలింగ్ సరళి తనకు వ్యతిరేకంగా జరిగిందన్న అక్కసుతోనే పిన్నెల్లి ఈవీఎంను ధ్వంసం చేశాడన్న భావన బలపడింది. కొన్నేళ్లుగా మాచర్ల నియోజకవర్గంలో పిన్నెల్లి సాగించిన దందా రాజకీయం.. గత ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రవ్యాప్తంగా సాగిందని, మాచర్లలో పిన్నెల్లి ఏవిధంగా ఓడిపోనున్నాడో రాష్ట్రంలో సీఎం జగన్‌రెడ్డి సైతం భారీ ఓటమి చవిచూడనున్నాడన్నది రాష్ట్రవ్యాప్తంగా ప్రజాభిప్రాయంగా వినిపిస్తోంది.



చైతన్యరథం

# జగన్‌కి వ్యతిరేకంగా నిశ్శబ్ద ప్రజావిప్లవం

## మాచర్ల ప్రజలు పిన్నెల్లిని తిరస్కరించారన్న వర్ల రామయ్య

- ఇది అర్ధమయ్యే ఈవీఎం బద్దలుకొట్టి పిన్నెల్లి విధ్వంసం
- కేంద్ర బలగాలుంటే కాల్చిపారేసేవారు, లేదా రెక్కలు విరిచి పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లేవారు
- టీడీపీ రీ పోలింగ్ అడగలేదంటూ సజ్జల పచ్చి అబద్ధాలు
- జగన్‌రెడ్డి రాక్షసపాలనకు జనం ముగింపు పలికారు

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో వచ్చిన నిశబ్ద విప్లవం జగన్‌రెడ్డి నేతృత్వంలోని వైసీపీ రాక్షస పాలనను పాతిపెట్టిందని.. జూన్ 4న ఇది స్పష్టమవుతుందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఉద్ఘాటించారు. మాచర్లలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరాచకాన్ని ఆ నియోజకవర్గ ప్రజలు అణిచివేశారని తెలిపారు. దాన్ని జీర్ణించుకోలేకే పిన్నెల్లి విధ్వంసానికి తెరలేపి ఈవీఎంను పగలగొట్టాడని ధ్వజమెత్తారు. పిన్నెల్లి పగలగొట్టిన ఈవీఎం బాక్సు నుండి పడిన స్లిప్పుల్లో 22 ఓట్లు టీడీపీకి, 6 ఓట్లు వైసీపీకి పడినట్లుగా కనిపించింది. అందుకే ఓటమి భయంతో పిన్నెల్లి మరింత విధ్వంసానికి తెరలేపాడని విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం వర్ల రామయ్య విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వచ్చిన నిశబ్ద విప్లవం జగన్ రెడ్డి నిర్మించుకున్న నేర సామ్రాజ్యాన్ని కూలదోసిందన్నారు. జగన్ రెడ్డి వికృత పరిపాలనకు స్వస్తి పలికిందన్నారు. సున్నితమైన బూత్‌ల్లో ఎలక్షన్ కమిషన్ కేంద్ర బలగాలను నియమించినట్లయితే మాచర్లలో విధ్వంసం సృష్టించిన పిన్నెల్లిని రెక్కలు విరిచి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లేవారు. లేదంటే కాల్చిపారేసేవారు. సెన్సిటివ్‌బూత్ అని తెలిసినా అక్కడ కేంద్రబలగాలను పెట్టలేదంటే అది ఎన్నికల కమిషన్ నిర్లక్ష్యమా. లోకల్ పోలీసు అధికారుల కుట్రా.. పిన్నెల్లి ప్రోద్బలంతో ఆ విధంగా చేశారా. ఎన్ని బూత్‌ల వద్ద కేంద్రబలగాలను నియమించారో.. వారిని ఎలా ఉపయోగించారో మాచర్ల పోలీసులు చెప్పాలని వర్ల డిమాండ్ చేశారు.



### సజ్జలవి అబద్ధాలు

పిన్నెల్లి పవిత్రుడని, ఏ నేరం చేయని అమాయకుడని, జగన్ రెడ్డికి ఇష్టమైన వాడని, అతను ఈవీఎం బాక్సులు ధ్వంసం చేయడని సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి బుకాయిస్తున్నాడు. ఈవీఎంలు పగలగొడితే రీపోలింగ్ కోసం టీడీపీ అడగలేదని సజ్జల రామకృష్ణారెడ్డి అవగాహన లేకుండా... పచ్చి అబద్ధాలు చెబుతున్నాడు. మాచర్లలో 4 బూత్‌లు, సత్తెనపల్లి 6, దర్శి 5, ఒంగోలు 5, శ్రీకాళహస్తి 1, చిత్తూరులో 1, మదనపల్లి 1, అనంతపురం అర్బన్ 7, పుట్టపర్తి 2, మొత్తం 31 బూత్‌ల్లో రీపోలింగ్ కోసం టీడీపీ డిమాండ్ చేసిన విషయం సజ్జలకు తెలియదా. తెలిసి కూడా రీపోలింగ్ అడగలేదనడం సిగ్గుచేటని వర్ల దుయ్యబట్టారు.

### ఓటమి తరువాత జగన్ ఎక్కడుంటారు

ఇంకా ఎందుకు ఈ మేకపోతు గాంభీర్యం. మాచర్లలో వచ్చిన నిశబ్ద విప్లవం పిన్నెల్లి అరాచకాలకు పాతరేసింది. వైసీపీకి కౌంటింగ్ ఏజెంట్లుగా కూర్చోవడానికి కూడా జనం దొరకడంలేదు, భయపడుతున్నారు. స్పష్టమైన మెజార్టీతో టీడీపీ గెలవబోతుంది. చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. ఇప్పటికే కొంత మంది వైసీపీ నాయకులు పారిపోయారు. అండర్ గ్రౌండ్‌కు వెళ్లి దాక్కున్నారు. పోలీసులు కూడా మారిపోయి, చట్టాన్ని అనుసరిస్తున్నారు. ఎంతకాలం అబద్ధాలతో రాష్ట్ర ప్రజలను మోసం చేస్తారు? ఫలితాల తరువాత జగన్ రెడ్డి మకాం లండన్‌కు మార్చేస్తారా. లండన్‌లో జగన్‌రెడ్డి పెద్ద భవనం కొన్నట్లు తెలిసింది. నిజమో కాదో ఆయనే చెప్పాలి. ఓడిపోయిన తరువాత జగన్ రెడ్డి ఇక్కడే ఉంటారని సజ్జల రామకృష్ణారెడ్డి, వైసీపీ నేతలు చెప్పగలరా? ఇంకా కొంత మంది అధికారులు జగన్ రెడ్డి సేవలో తరించాలని తపన పడుతున్నారు. ఇకనైనా వారు మారాలి. తెలిసి తప్పు చేసిన వారిని ఎవరినీ వదిలేది లేదని టీడీపీ అధినేత మాటగా నేను చెబుతున్నాను. అధికారులు ఇకనైన చట్టబద్ధంగా పనిచేయాలి. సజ్జల, అంబటి రాంబాబు లాంటి వైసీపీ నేతలు ఇకనైనా పిచ్చివాగుడు కట్టిపెట్టాలి. టీడీపీ అధికారంలోకి రావటం ఖాయం. గతంలో అమరావతిలో రాజధాని నిర్మాణానికి ప్రధాని ఎక్కడైతే శంకుస్థాపన చేశారో అక్కడే ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయాలనేది తన కోరిక అని వర్ల రామయ్య తెలిపారు.

# పిన్నెల్లిని ఎన్నికల్లో పోటీకి అనర్హుడిగా ప్రకటించాలి

## టీడీపీ నేత కనకమేడల డిమాండ్

అమరావతి: మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరాచకాలు ఒక్కొక్కటిగా ఇప్పుడు వెలుగులోకి వస్తున్నాయని టీడీపీ సీనియర్ నేత, మాజీఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ విమర్శించారు. ఈవీఎం ధ్వంసం చేసిన కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న మాచర్ల వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై జూన్ 6 వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఏపీ హైకోర్టు గురువారం పోలీసులను ఆదేశించిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ వ్యవహారంపై టీడీపీ నేత కనకమేడల రవీంద్రకుమార్ స్పందించి, శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. మాచర్ల నియోజకవర్గం సమస్యాత్మక ప్రాంతమైనా సరైన బందో బస్తు ఏర్పాటు చేయలేదన్నారు. దేశంలో ఎక్కడా లేని రీతిలో హింస చోటు చేసుకున్నా పిన్నెల్లిని అరెస్టు చేయలేదు. పిన్నెల్లిని హౌస్ అరెస్టు నుంచి పకడ్బందీ వ్యూహంతో రాష్ట్రం నుంచి తప్పించారు. ఈసీ అరెస్టు చేయాలని ఆదేశించినా పోలీసులు జాప్యం చేశారు. పోలీసుల చేతికి చిక్కినట్లే చిక్కి తప్పించుకోవడానికి పోలీసులే పూర్తి సహకారం అందించారు.ఇలాంటి ఎన్నికల హింసాత్మక ఘటనలను అత్యంత తీవ్రమైన నేరంగా పరిగణించి... నిరోధించాల్సిన అధికారులే... ఎమ్మెల్యేకు సహకరించారు. హింసాత్మక చర్యలకు సహకరించి ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేశారు. టీడీపీ ఏజెంట్ నంబూరి శేషగిరిరావుపై హత్యాయత్నం చేసినా కేసు నమోదు చేయలేదన్నారు. ఈ విధంగా వైసీపీకి కొమ్ము కాస్తున్న పోలీసులు, అధికారులు కౌంటింగ్‌లో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తారా అన్న అనుమానం కలుగుతోంది. రాష్ట్రంలో పలువురు ఉన్నతాధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడి, వైసీపీకి సహకరించే విధంగా వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో జరిగినంత అధికార దుర్వినియోగం, అక్రమాలు, హింసాకాండ మరే రాష్ట్రంలో లేదు. ఇప్పటికైనా ఎన్నికల అధికారులు స్పందించి... పిన్నెల్లిపై కేసు నమోదు విషయంలో, తదుపరి విచారణలో లోపభూయిష్టంగా వ్యవహరించిన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలి. సమగ్రమైన ఆధారాలతో... సర్వోన్నత న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పిన్నెల్లిని అరెస్టు చేసి... ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హుడిగా ప్రకటించాలి. కౌంటింగ్‌కు సీఈసీ రాష్ట్రంలో ప్రత్యేక చర్యలు చేపట్టాలి. భద్రతా చర్యలను స్వయంగా ఎన్నికల కమిషనే పర్యవేక్షించాలని కనకమేడల డిమాండ్ చేశారు.



# జయ బాడిగకు చంద్రబాబు అభినందనలు

- అమెరికాలో శాక్రమెంటో కౌంటీ సుపీరియర్ జడ్జిగా జయ నియామకం

అమరావతి(చైతన్యరథం): విజయవాడ మూలాలున్న జయ బాడిగ అమెరికాలో కీలక పదవిని చేపట్టటంపై టీడీపీ అధినేత చంద్రబాబు అభినందనలు తెలిపారు. కాలిఫోర్నియాలోని శాక్రమెంటో కౌంటీ సుపీరియర్ జడ్జిగా ఆమె నియమితులయ్యారు. ఆమె గత రెండేళ్లుగా కొనసాగుతున్న న్యాయస్థానంలోనే పదోన్నతి పొందారు. జయ బాడిగ మచిలీపట్నం మాజీ ఎంపీ బాడిగ రామకృష్ణ కుమార్తె. కాగా, జయ బాడిగ అమెరికా న్యాయ వ్యవస్థలో కీలక పదవిని చేపట్టడం పట్ల చంద్రబాబు స్పందించారు. విజయవాడలో పుట్టిన జయ బాడిగ కాలిఫోర్నియా జడ్జి పదవిని చేపట్టిన తెలుగు సంతతికి చెందిన తొలి మహిళ కావడం సంతోషదాయకం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమెను అభినందిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఆమె తన పదవీకాలంలో విజయవంతం



కావాలని ఆకాంక్షిస్తున్నానంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు. జయ బాడిగ హైదరాబాద్ లో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేశారు. ఉస్మానియా వర్సిటీ నుంచి బీఏ పట్టా అందుకున్న ఆమె అమెరికాలో శాంటాక్లారా యూనివర్సిటీ నుంచి న్యాయశాస్త్రంలో పట్టభద్రులయ్యారు. పదేళ్ల పాటు ప్రైవేట్ న్యాయవాదిగా కొనసాగారు.

# పిన్నెల్లి అరాచకాలపై సిట్‌తో విచారణ

## - టీడీపీ ఎస్టీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు ధారు నాయక్ స్పష్టీకరణ

అమరావతి (చైతన్యరథం): మాచర్ల వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరాచకాలకు దళిత, గిరిజనులు పెద్దసంఖ్యలో బలైపోయారని, ఆయన చేసిన అక్రమాలు, అరాచకాలు, దౌర్జన్యాలు, దుర్మార్గాలకు చట్టరీత్యా శిక్ష అనుభవించక తప్పదని టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం ధారు నాయక్ విరుచుకుపడ్డారు. కొత్త ప్రభుత్వంలో ఆయన అక్రమాలపై సిట్ వేసి విచారణ చేసి కోర్టుల ద్వారా శిక్షపడేలా చేస్తామని స్పష్టం చేశారు. ఈ నెల 13 న జరిగిన పోలింగ్ సందర్భంగా పిన్నెల్లి గూండాలు టీడీపీ తరపున ఏజెంట్లుగా నిలబడిన దళిత, గిరిజనులపై దాడికి పాల్పడ్డారని శుక్రవారం ఒక ప్రకటనలో ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెల్దుర్తి మండలం, కొత్తపుల్లారెడ్డి గూడెంలో 8 మంది గిరిజన ఏజెంట్లపై పిన్నెల్లి గూండాలు దాడికి పాల్పడ్డారు. గూడెంలోని మూడు పోలింగ్ బూత్‌లలోకి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన అనుచరులు అక్రమంగా చొరబడి ఏజెంట్లుగా కూర్చున్న గిరిజనులను బయటకు లాక్కొచ్చి విచక్షణరహితంగా కర్రలు, కత్తులు, రాడ్లతో దాడి చేశారు. కేతావత్ రేఖ్యా నాయక్ అనే గిరిజనుడిని బరిసెతో కడుపులో పొడిచారు.



వారి ఇళ్లపై పడి కుటుంబ సభ్యులను కొట్టారు. ఊరిలోని సెల్ ఫోన్ టవర్ల సిగ్నల్స్ రాకుండా వైర్లను కత్తిరించారు. రేఖ్యా నాయక్ ప్రస్తుతం గుంటూరు ఆసుపత్రిలో చావుబ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుండగా మిగిలిన గిరిజనులు ప్రాణభయంతో పారిపోయారు. వారు ఇప్పుడు ఎక్కడున్నారో కూడా తెలియదు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మరలా వచ్చి ఇళ్లపై పడి చంపుతాడనే భయాందోళనలో గిరిజనులు బిక్కు బిక్కుమంటూ బ్రతుకుతున్నారు. జగన్ రెడ్డి అరాచక పాలనలో గిరిజనులు పోలింగ్ ఏజెంట్లుగా కూడా కూర్చునే హక్కు లేదా? పట్టపగలే ఇంతటి దారుణాలకు ఒడిగట్టిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని కోర్టులో బెయిల్ వచ్చే వరకు పోలీసులే కాపాడారు. పిన్నెల్లికి ప్రజాస్వామ్యం అంటే లెక్కలేదు. ప్రశాంత వాతావరణంలో నిష్పాక్షిక ఎన్నికల ప్రక్రియకు అడ్డంకులు సృష్టించిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చట్టం నుంచి తప్పించుకోలేరన్నారు.

చైతన్యరథం

పుణ్యభూమి నా దేశం నమో నమామి

సంపాదకీయం

## తప్పించుకోలేడు!

నిర్లజ్జగా...

# ప్రజాస్వామ్య వస్త్రాపహరణం

**ఎన్నికల నిర్వహణలో రాష్ట్ర ఎన్నికల సంఘం గతంలో ఎన్నడూ లేనంతగా విఫలమైంది. ప్రజాస్వామ్య పరిరక్షణకు కొందరు అధికారులు అండదండలతో ఎన్నికల్లో అనుచిత లబ్ధి పొందాలనుకున్న వైసీపీ కుటిల పన్నాగాలపై ప్రతిపక్షాలు ఎప్పటికప్పుడు మొత్తుకున్నా.. చివరి క్షణం వరకూ ఎన్నికల సంఘం సీరియస్‌గా తీసుకోకపోవడం ఫలితమే.. రాష్ట్రంలో ఎన్నికల హింసకు కారణమైంది.**

నీరుకొండ ప్రసాద్

**మూడుసార్లు ఎమ్మెల్యేగా బాధ్యతలు నిర్వర్తించిన ప్రజాప్రతినిధి బూత్‌లోకి తెగబడి ఈవీఎంను ధ్వంసం చేయడాన్నిబట్టే.. అలాంటి వ్యక్తులకు ఆశ్రయమిస్తున్న పాలకపక్షం స్థాయిని అర్థం చేసుకోవచ్చు. ఇక ఎమ్మెల్యే ఈవీఎంను పగలగొడితే.. గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారంటూ ఎన్నికల సిబ్బంది ఫిర్యాదు చేయడం మరీ సిగ్గుచేటు. ఈవీఎంను ధ్వంసం చేసింది ఎమ్మెల్యే పిన్నెల్లి అని తెలిసినా.. కేంద్ర ఎన్నికల సంఘం జోక్యం చేసుకునే వరకూ ఆయనపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేయకపోవడం రాష్ట్ర ఎన్నికల సంఘం, పోలీస్ వ్యవస్థ వైఫల్యానికి నిలువుటద్దం. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల సంఘం పారదర్శక ఎన్నికలు నిర్వహించిందని ఎలా అనుకోవాలి?**

## చివరి మాట



**పాల్వాయి గేట్ వీడియో నిజమైనదేనని ఎన్నికల సంఘం ప్రకటిస్తుందా?: సజ్జల రామకృష్ణారెడ్డి**



చైతన్యరథం

# రాష్ట్రంలో వైసీపీ దుకాణం బంద్

## అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్న సజ్జల ◆ టీడీపీ నేత వర్ల రామయ్య విమర్శ

## పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్‌కు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని సీఈఓకు టీడీపీ నేతల వినతి

అమరావతి(చైతన్యరథం): సీఎం జగన్ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అవగాహనారాహిత్యంతో మాట్లాడుతూ... వైసీపీ కార్యకర్తలను రెచ్చగొడుతున్నాడని టీడీపీ పొలిట్‌బ్యూరోసభ్యుడు వర్ల రామయ్య మండిపడ్డారు. టీడీపీ నేతలు శుక్రవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని కలిసి పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ఏర్పాట్లపై వినతి పత్రం సమర్పించారు. వివిధ రాజకీయ పార్టీలు నియమించుకున్న కౌంటింగ్ ఏజెంట్లు పోస్టల్ బ్యాలెట్లను తాకేందుకు వీలు లేకుండా ఇనుప మెష్ కానీ,బ్యారికేడ్లు కానీ ఏర్పాటు చేయాలని కోరారు. వీలుంటే ఈవీఎం ఓట్ల లెక్కింపు, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపును వేరువేరు హాళ్లలో చేపట్టాలన్నారు. అనంతరం విలేకరులతో వర్ల రామయ్య మాట్లాడుతూ... మాచర్లలో నిశ్శబ్ద విప్లవం వచ్చింది, ఆ నిశ్శబ్ద విప్లవంలో వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కొట్టు కుని పోతున్నాడన్నారు. పోలింగ్ బూత్‌లో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎంను ధ్వంసం చేస్తే సీఈఓ ఎలాంటి చర్యలు తీసుకోలేదు.పోలింగ్ బూత్ 202లో పిన్నెల్లి ఈవీఎం ధ్వంసం చేశాడు. అక్కడ బయటపడ్డ వీవీ ప్యాట్ స్లిప్‌లు చూస్తే అందులో 6 ఓట్లు వైసీపీకి.. 22 ఓట్లు టీడీపీకి పడ్డాయి. అవి చూసి పిన్నెల్లికి పిచ్చెక్కింది. మాచర్లలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాకొద్దని ప్రజలు నిర్భయంగా ఓట్లు వేశారు. మాచర్లలో మొదలైన నిశ్శబ్ద విప్లవం రాష్ట్రంలోని మిగతా 174 నియోజకవర్గాల్లోనూ వచ్చిందన్నారు.



అల్లర్లు సృష్టించి సజావుగా కౌంటింగ్ జరగకుండా ఉండేందుకు ఏజెంట్లను కిడ్నాప్ చేసి గందరగోళం సృష్టించేందుకు సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి కుట్ర పన్నారు. ఇక వైసీపీ కుట్రలు చెల్లవు. రాష్ట్రంలో వైసీపీ దుకాణం బంద్ అయింది. పోలీసులు కూడా వైసీపీ నేతల మాట వినే పరిస్థితిలో లేరు. చట్టం ప్రకారం పని చేస్తామని పోలీసులు బదులిస్తున్నారు. ఇకనైనా రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడేందుకు సజ్జల రామకృష్ణారెడ్డి, డిజిపి సహకరించాలి.

సజ్జల అవగాహన రాహిత్యంగా మాట్లాడటం మానుకోవాలి. టీడీపీ నేతలు రీ పోలింగ్ కోరలేదని సజ్జల అబద్ధాలు చెబుతున్నాడు. టీడీపీ తరఫున 32 చోట్ల రీపోలింగ్ కోరాం. ఓడిపోతున్నామన్న నిరాశ, నిస్పృహలో సజ్జల రామకృష్ణారెడ్డి ఏవేవో మాట్లాడుతున్నారు. ఓడిపోతున్నామని తెలిసి చాలామంది వైసీపీ నేతలు ఇళ్లకే పరిమితమయ్యారు. వై నాట్ 175 అన్న పెద్దలు కనీసం డిపాజిట్లు అయినా దక్కుతాయా అని కొందరు, ప్రతిపక్ష హోదా అయినా దక్కుతుందా అని మరికొందరు ఆందోళన చెందుతున్నారు. వైసీపీ కార్యాలయాలు చిన్నబోయి ఒకరిద్దరు బిక్కుబిక్కుమంటూ కూర్చుంటున్నారు. కౌంటింగ్ ఏజెంట్లుగా ఉండటానికి కూడా ఆ పార్టీకి కార్యకర్తలు కరువయ్యారు. ఈ నిశ్శబ్ద విప్లవం ప్రభావం జూన్ 4 ఉదయం 10 గంటలకు భగ్గుమంటుందని వర్ల అన్నారు.

### సీఎస్‌ను పక్కన పెట్టాలి: దేవినేని ఉమ

ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో సీఎస్ జవహర్‌రెడ్డిని పక్కన పెట్టాలని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. ఎలక్షన్ కమిషన్ అధికారులతోనే కౌంటింగ్ నిర్వహించాలని కోరారు. ఎన్ని టేబుళ్లలో కౌంటింగ్ చేస్తున్నారో ముందుగానే చెప్పాలన్నారు. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దౌర్జన్యం చేసిన పోలింగ్ సెంటర్‌లో టీడీపీ ఏజెంట్ శేషగిరిరావుపై దాడి ఘటనపై కూడా కేసులు పెట్టి ఉంటే పిన్నెల్లికి బెయిల్ వచ్చేది కాదన్నారు.

### ఏజెంట్లను వైసీపీ నేతలు బెదిరించారు: పల్లె రఘునాథరెడ్డి

నల్లమాడలో తమ ఏజెంట్లను వైసీపీ నేతలు బెదిరించారని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తెలిపారు. వైసీపీ అభ్యర్థి శ్రీధర్‌రెడ్డి ప్రోద్బలంతో తమ వాహనాలపై దాడులు చేశారని మండిపడ్డారు. ఈ విషయాలు సీఈఓ ఎంకే మీనా దృష్టికి తీసుకెళ్లామన్నారు.

వినతిపత్రం అందజేసినవారిలో మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధులు డాక్టర్ బీఎస్‌రెడ్డి,ఎస్పీ సాహెబ్,గుంటూరు మిర్చియార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు,తదితరులు ఉన్నారు.

---

పిన్నెల్లి బాధితుడు మాణిక్యాలరావుకు

## చంద్రబాబు ఫోన్

*పార్టీ అండగా ఉంటుందని భరోసా*

అమరావతి(చైతన్యరథం): మాచర్ల వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుల బెదిరింపులతో ప్రాణభయంతో పారిపోయిన దళితుడు నోముల మాణిక్యాలరావుతో టీడీపీ అధినేత చంద్రబాబు శుక్రవారం ఫోన్‌లో మాట్లాడారు. పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం, కండ్లగుంట



గ్రామానికి చెందిన నోముల మాణిక్యాలరావు ఎన్నికల రోజున గ్రామంలో 114వ బూత్‌లో టీడీపీ ఏజెంట్‌గా కూర్చున్నారు. ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తమ్ముడు వెంకట్రామిరెడ్డి బూత్‌లోకి వచ్చి రిగ్గింగ్‌కు పాల్పడటంతో మాణిక్యాలరావు అడ్డుకున్నారు. దీంతో వెంకట్రామిరెడ్డి తన అనుచరులతో కలిసి మాణిక్యారావు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాడు. అనంతరం పోలింగ్ బూత్ వద్దకు వెళ్లి నిన్ను వదిలేది లేదని, చంపేస్తామని మాణిక్యాలరావును బెదిరిం చాడు. దీంతో ప్రాణభయంతో ప్రస్తుతం మాణిక్యాల రావు హైదరాబాద్‌లో ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో మాణిక్యాల రావుతో చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పారు.

---

## కంబోడియాలో చైనా ముఠా నుంచి

# విశాఖ యువతకు విముక్తి

- కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగాలంటూ ఎర
- నిరుద్యోగులను కాంబోడియా తీసుకెళ్లి చైనా కంపెనీలకు అమ్మేసిన ముఠా
- బాధితులతో సైబర్ నేరాలు చేయించిన చైనా ఏజెంట్లు
- విశాఖ పోలీసుల చొరవతో తిరిగొచ్చిన బాధితులు



విశాఖపట్నం: విదేశాల్లో ఉద్యోగాల పేరిట కాంబోడియాకు అక్రమ రవాణా అయి, అక్కడ ఒక స్కాంలో చిక్కుకున్న బాధితులు విశాఖకు తిరిగి వచ్చే ప్రక్రియ ప్రారంభమయింది.విశాఖ పోలీసుల చొరవతో 10 మంది బాధితులు శుక్రవారం సాయంత్రం విశాఖ చేరుకున్నారు. మొదటి దశలో వివిధ విమానాల ద్వారా 58 మంది బాధితులు స్వదేశానికి చేరుకోనున్నారు. వారిని ఉద్యోగాల పేరిట కాంబోడియా తరలించిన సదరు ముఠా... అక్కడ వారిని చైనా కంపెనీలకు విక్రయించింది. అయితే, ఈ ముఠా నుంచి ఓ వ్యక్తి తప్పించుకుని వచ్చి విశాఖ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ మానవ అక్రమ రవాణా గుట్టురట్టయింది. కాంబోడియా నుంచి విశాఖకు వచ్చిన పది మంది మానవ అక్రమ రవాణా బాధితులతో విశాఖ పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ విమానాశ్రయంలో మాట్లాడారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చైనా ఏజెంట్లు.. బాధితులకు సైబర్ నేరాలపై శిక్షణ ఇచ్చారని తెలిపారు. వీరితో వివిధ రకాల స్కామ్స్ చేయించి విశాఖ నుంచే దాదాపు రూ.120కోట్లు కొల్లగొట్టారని వెల్లడించారు. ఇండియన్ ఎంబసీ సమన్వయంతో బాధితులు విశాఖ చేరుకున్నారని సీపీ తెలిపారు. స్థానికంగా ఉన్న కొందరు ఏజెంట్లు.. డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగాల పేరుతో యువతను మోసం చేశారు. మన రాష్ట్రంలోని దాదాపు 150 మంది నుంచి ఒక్కొక్కరి వద్ద రూ.1.50లక్షలు తీసుకుని కాంబోడియాలోని చైనా ఏజెంట్లకు అప్పగించారు. గత ఆరు నెలలుగా వారంతా కాంబోడియాలో చిత్రహింసలకు గురవుతున్నారు. సైబర్ నేరాలకు పాల్పడి భారతీయులను మోసం చేస్తేనే ఆహారం అందించేవారన్నారు. బాధితులంతా అక్కడి చైనా అధికారుల ముందు నిరసన వ్యక్తం చేయడం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. ఈ విషయం ఇండియన్ ఎంబసీ దృష్టికి వెళ్లడం, విదేశాంగ శాఖ అధికారులతో విశాఖ సిటీ పోలీస్ మాట్లాడటం జరిగాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం 10 మంది వచ్చారు. తరువాతి విమానంలో మరో 18 మంది వస్తున్నారు. కాంబోడియా ముఠా నుంచి తప్పించుకున్న ఓ యువకుడు విశాఖ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అక్కడి వ్యవహారం వెలుగు చూసింది. బాధితులంతా సురక్షితంగా ఇంటికి చేరుకునే వరకు అండగా ఉంటాం" అని సీపీ తెలిపారు.

---

## మానవ అక్రమ రవాణా కేంద్రంగా రాష్ట్రం

**- నకిలీ ఏజెంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలన్న చంద్రబాబు**

అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మానవ అక్రమ రవాణా కేంద్రంగా మారటం పట్ల టీడీపీ అధినేత చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. ఇండియా, కాంబోడియా దేశాల్లో పనిచేస్తున్న ఒక ముఠా ఇక్కడి నుంచి 150 మంది యువకులను అక్రమ రవాణా చేసి, వారితో బలవంతంగా సైబర్ నేరాలు చేయించటం దారుణమన్నారు. రాష్ట్ర యువతను మోసం చేసి ఉద్యోగాల పేరిట కాంబోడియా తరలించి వారి భవిష్యత్‌ను నాశనం చేస్తున్న నకిలీ ఏజెంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితులను వీలైనంత త్వరగా స్వదేశానికి తీసుకువచ్చేందుకు సాయం చేయాలని విదేశాంగ మంత్రి జయ్‌శంకర్‌ను చంద్రబాబు కోరారు.

# మాచర్ల మారణహోమం
# పాత్రధారి పిన్నెల్లి, సూత్రధారి జగన్‌రెడ్డి

## ధ్వజమెత్తిన ఎమ్మెల్సీ ఇక్బాల్

- ఓడిపోతున్నామని తెలిసే హింసకు తెరలేపారు
- మాచర్ల, తిరుపతి, తాడిపత్రి, నరసరావుపేట ఘటనలే నిదర్శనం
- పిన్నెల్లిని కావాలనే తప్పించారు. నామమాత్రపు కేసులు పెట్టారు
- జూన్ 4న టీడీపీ కూటమి అఖండ మెజార్టీతో గెలవడం ఖాయం
- అధికారులు భయంవీడి కౌంటింగ్ సక్రమంగా జరిగేందుకు సహకరించాలి



అమరావతి(చైతన్యరథం): మాచర్ల మారణహోమానికి పాత్రధారి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అయితే, సూత్రధారి జగన్‌రెడ్డి అని టీడీపీ నాయకుడు, ఎమ్మెల్సీ మహ్మద్ ఇక్బాల్ విమర్శించారు. ఓటమి భయం పట్టుకున్న జగన్‌రెడ్డి దోపిడీసొమ్మును విచ్చలవిడిగా పందేరం చేయటంతో పాటు.. భారీస్థాయిలో అరాచకం, హింస సృష్టించైనా సరే గెలిచేందుకు కుట్ర చేశాడన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఇక్బాల్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ 2019లో చంద్రబాబు అధికారంలో ఉండగా ఎన్నికలు ఎంతో ప్రశాంతంగా జరిగాయన్నారు. నేడు జగన్ రెడ్డి, ఆయన తొత్తులు ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేస్తూ.. అడ్డదారుల్లోనైనా గెలుపే లక్ష్యంగా టీడీపీ నేతలపై దాడులు, హింసకు తెగబడ్డారు. పల్నాడు, తిరుపతి, చంద్రగిరి, నరసరావుపేటలతో పాటు చాలా చోట్ల విధ్వంసం, రక్తపాతం సృష్టించారు. మాచర్లలో ఈవీఎంను ధ్వంసం చేసిన పిన్నెల్లి అరాచకం ప్రజలందరూ చూసినా గుర్తు తెలియని వ్యక్తులంటూ 324 కేసు పెట్టడం దారుణం. అప్పుడు 307 సెక్షన్ కింద కేసు పెట్టి ఉంటే పిన్నెల్లికి బెయిల్ వచ్చేది కాదు. పిన్నెల్లిని పోలీసుల సహకారంతోనే తప్పించారు. పిన్నెల్లి, వైసీపీ గుండాల అరాచకంతో టీడీపీ ఏజెంట్‌గా ఉన్న నంబూరి శేషగిరిరావు ఊరి విడిచి పొలాల్లో తలదాచుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. శేషగిరిరావును హత్య చేయాలని చూసినా పోలీసులు కేసు పెట్టలేదని ఇక్బాల్ విమర్శించారు.

గతంలో స్థానిక ఎన్నికల్లో పిన్నెల్లి దౌర్జన్యంగా మాచర్ల నియోజకవర్గంలోని 74 పంచాయతీలను ఏకగ్రీవం చేసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలపై దాడులకు తెగబడ్డారు. వైసీపీ దాడులతో 100 ముస్లిం కుటుంబాలు సొంత ఊరు విడిచిపోయాయి. బీసీ వ్యక్తి చంద్రయ్యను సినిమా తరహాలో దారుణంగా గొంతుకోసి చంపారు. పిన్నెల్లికి మంత్రి పదవి ఇవ్వలేకపోవడంతో, అందుకు బదులుగా చేతనైన మేర దోచుకోమంటూ జగన్‌రెడ్డి లైసెన్స్ ఇచ్చేశాడు. దీంతో పిన్నెల్లి ఇష్టానుసారంగా దోపిడీలకు పాల్పడి దాదాపు రూ. 2000 కోట్లు కొల్లగొట్టాడు. నియోజకవర్గంలో అడ్డు అదుపు లేకుండా బరితెగించి ప్రవర్తించాడని ఇక్బాల్ దుయ్యబట్టారు.

### రక్తపాతం వైసీపీ నేతల కుట్రే

గతంలో ఎర్రగొండపాలెం, పుంగనూరుల్లో చంద్రబాబుపై దాడులు చేయించి మళ్లీ టీడీపీ నేతలపైనే అక్రమ కేసులు పెట్టారు. రాష్ట్రంలో వైసీపీ మాత్రమే ఉండాలని, ఇతర పార్టీలేవీ ఉండరాదనే విధంగా జగన్‌రెడ్డి అణిచివేతకు పాల్పడినా టీడీపీ నేతలు, కార్యకర్తలు ఎదురొడ్డి నిలిచారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగనివ్వరాదనే ఉద్దేశంతో వైసీపీ నేతలు కుట్రలకు పాల్పడి, రక్తపాతాన్ని సృష్టించారు. పలువురు పోలీసు ఉన్నతాధికారులు, డీఎస్పీ చైతన్య లాంటి అధికారులు చట్టాలను ఉల్లంఘించి మరీ వైసీపీ సేవలో తరించటంతో వైసీపీ నేతలు రెచ్చిపోయారు. టీడీపీ సానుభూతిపరులు ఊళ్లు విడిచి వెళ్లాల్సిన పరిస్థితి తీసుకువచ్చారు. అరాచకం సృష్టించిన పిన్నెల్లి లాంటి నేతలను సౌమ్యులు అంటున్న జగన్‌రెడ్డి విజ్ఞతను ఏమనాలో అర్థం కావడంలేదు. జగన్‌రెడ్డి అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేశాడు. విద్యావ్యవస్థను భ్రష్టుపట్టించి బైజూస్‌కు వేల కోట్లు కట్టబెట్టి కమీషన్‌లు దండుకున్నారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నాడు. 2019 నుండి 2024వరకు ఇసుక, మద్యం, ఇతర అంశాల్లో జరిగిన దోపిడీలపై రికార్డులను దగ్ధం చేయకుండా ఈసీ చర్యలు తీసుకోవాలి. కిందిస్థాయి పోలీసులు భయపడకుండా ఎలక్షన్ కమిషన్ మనోధైర్యం కల్పించాలి. అధికారులు భయపడాల్సిన అవసరంలేదు. సెలవులు పెట్టుకుని వెళ్లాల్సిన అవసరంలేదు. అధికారులను బెదిరిస్తున్న నాయకులు నాలుగవ తేదీ తరువాత కనిపించరు. అధికారులు నిష్పక్షపాతంగా పనిచేయాలి. లా అండ్ ఆర్డర్‌ను కలెక్టర్లు, ఎమ్మార్వోలు కూడా కాపాడాలని ఇక్బాల్ అన్నారు.

### అధికారుల మార్పుపై అనవసర రాద్ధాంతం

అధికారులను మార్చారంటూ వైసీపీ నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారు. 2019లో కూడా ఎన్నికల ముందు అధికారులను మార్చారు. అప్పుడు ఎటువంటి గొడవలు జరగలేదు. కానీ నేడు వైసీపీ ప్రభుత్వంలో ఉన్న సీఎస్ జవహర్‌రెడ్డి పంపిన జాబితా నుండే నియమించిన అధికారులే విధుల్లో ఉన్నారు. అయినా టీడీపీపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు. 2019లో చంద్రబాబు ప్రజల తీర్పును ఆమోదించారు. నేడు వైసీపీ నేతలు ఓటమి భయంలో హింసకు పూనుకున్నారు. వాలంటీర్లను కూడా దుర్వినియోగం చేసి గెలవాలనుకున్నారు. దౌర్జన్యాలు, అధికారుల సహకారంతో గెలవాలనుకున్న వైసీపీ ప్లాన్ బెడిసి కొట్టడంతో హింసకు తెరలేపారు. పిన్నెల్లి, పెద్దారెడ్డి లాంటి నేరగాళ్లకు మద్దతు తెలుపుతున్న జగన్ రెడ్డి పాలన వద్దని.. ప్రజలకు మేలు చేసే నాయకులు కావాలని.. జనం చంద్రబాబును గెలపించాలని నిర్ణయానికి వచ్చారు. ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. టీడీపీ కూటమి 140 నుండి 150 సీట్లతో అధికారంలోకి రాబోతుంది. ఇకనైనా అధికారులు తప్పులకు తావులేకుండా ఎలక్షన్ కౌంటింగ్ రోజు నిర్భయంగా పనిచేయాలి. దాడులు చేసేవారిని ముందే పసిగట్టి శిక్షించాలి. ఒత్తిడిలో ఉన్న అధికారులు బయటకు రావాలి. జూన్ 4 తరువాత మంచిరోజులు వస్తాయి. జూన్ 4న బాక్సులు బద్దలయ్యేలా ప్రజామోదంతో టీడీపీ అఖండ మెజార్టీతో గెలవబోతోందని ఇక్బాల్ ధీమా వ్యక్తం చేశారు.

---

ఎన్నికల విధుల్లో ఉన్న పోలీసులకు

## మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

డీజీపీకి టీడీపీ నేతల వినతి



అమరావతి(చైతన్యరథం): ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న పోలీసు సిబ్బంది పలు ఇబ్బందులు పడుతున్నారని, వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించాలని టీడీపీ నాయకులు మహ్మద్ ఇక్బాల్, ఎంఎస్ బేగ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు డీజీపీ హరీష్‌కుమార్ గుప్తాకు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. బందోబస్తు విధుల్లో పాల్గొంటున్న పోలీసుల సమస్యలు పరిష్కారించాలని కోరారు. కింది స్థాయిలో పోలీసులు డ్యూటీలకు వెళితే తిండికూడా దొరకని పరిస్థితి ఉంది. మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. జూన్ 4న ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న తరుణంలో శాంతి,భద్రతల పరంగా పోలీసులకు తగిన సూచనలు, బందోబస్తు విధులను పకడ్బందీగా ప్లాన్ చేయాలని కోరారు. ఎలక్షన్ డ్యూటీలో ఉన్న పోలీసులకు సకాలంలో అలవెన్స్‌లు అందించాలని కోరారు.

---

## పిన్నెల్లి బ్రదర్స్ నరరూప రాక్షసులు

20 ఏళ్లుగా మారణహోమం సాగిస్తున్నారు: లోకేష్



అమరావతి (చైతన్యరథం): మాచర్ల నియోజకవర్గంలో ఇటీవలి పరిణామాల నేపథ్యంలో, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీవ్రంగా స్పందించారు. పిన్నెల్లి సోదరులు నర రూప రాక్షసులు అని ధ్వజ మెత్తారు. మాచర్ల నియోజకవర్గంలో 20 ఏళ్లుగా మారణహోమం సాగిస్తున్నారని మండిపడ్డారు. ప్రజలు బతకాలన్నా, ప్రజాస్వామ్యం నిలవాలన్నా వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి,ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. టీడీపీకి మద్దతు ఇస్తున్నారన్న కారణంతో ఊర్లకు ఊర్లు తగలబెడుతూ, కుటుంబాలను మట్టుబెడుతోన్న పిన్నెల్లి బ్రదర్స్ అక్రమాలకు చరమగీతం పాడాలని లోకేష్ ట్వీట్ చేశారు. నోముల మాణిక్యరావు అనే బాధితుడు పిన్నెల్లి సోదరుల అరాచకాల గురించి వివరించిన వీడియోను కూడా లోకేష్ పంచుకున్నారు.

---

## సెలవుపై వెళ్లిపోయిన తాడిపత్రి రిటర్నింగ్ అధికారి

- కౌంటింగ్‌కు వచ్చేది అనుమానమే
- పోలింగ్ రోజు, తరువాత పలు చోట్ల హింసాత్మక ఘటనలు
- ఆర్వోలపై వైసీపీ నేతల తీవ్ర ఒత్తిళ్లు
- సెలవుల కోసం ఈసీకి పలువురి వినతులు

అమరావతి: రాష్ట్రంలో ఈనెల 13న పోలింగ్ ముగిసినప్పటి నుంచి పరిస్థితి నివురుగప్పిన నిప్పులా ఉంది. రాష్ట్రంలో పోలింగ్ రోజున, ఆ తర్వాత రోజు జరిగిన హింసాత్మక ఘటనలు తీవ్ర ఉద్రిక్తతలకు కారణమయ్యాయి. కౌంటింగ్ సందర్భంగా ఇంకెలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయోనని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. పలుచోట్ల రిటర్నింగ్ అధికారులపై అధికార పార్టీ నేతల నుంచి ఒత్తిళ్లు వస్తున్నట్లు తెలుస్తోంది.

ఈ నేపథ్యంలో వైసీపీ నేతలు, ఉన్నతాధికారుల నుంచి వస్తున్న ఒత్తిడిని తట్టుకోలేక తాడిపత్రి ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాంభూపాల్‌రెడ్డి సెలవుపై వెళ్లారు. ఓవైపు తాడిపత్రిలో జరిగిన హింసాత్మక ఘటనలపై సిట్ దర్యాప్తు కొనసాగుతున్నప్పటికీ, ఆయన సెలవుపై వెళ్లడం గమనార్హం. తనను ఎన్నికల డ్యూటీ నుంచి తప్పించాలని రాంభూపాల్ రెడ్డి ఇదివరకే ఉన్నతాధికారులను కోరినా, కౌంటింగ్ వరకు కొనసాగాలని చెప్పారు. అయితే, తనకు ఆరోగ్యం బాగాలేదంటూ ఆయన మరోసారి సెలవు కోసం విజ్ఞప్తి చేయడంతో, అధికారులు అనుమతించక తప్పలేదు. రాంభూపాల్‌రెడ్డి రెండ్రోజులు సెలవు పెట్టినప్పటికీ, కౌంటింగ్ సమయానికి ఆయన విధుల్లో చేరటం అను మానంగానే ఉంది.

పలు జిల్లాల్లో రిటర్నింగ్ అధికారుల పరిస్థితి ఇలాగే ఉందని తెలుస్తోంది. ఎన్నికల అనంతరం అధికార పార్టీ అభ్యర్థుల ఒత్తిళ్లు తట్టుకోలేక పలువురు రిటర్నింగ్ అధికారులు ఈసీని సెలవులు అడుగుతున్నారు. ఈ విషయమై కొన్ని జిల్లాల నుంచి, ప్రత్యేకంగా రాయలసీమ ప్రాంతం నుండి ఈసీకి విజ్ఞప్తులు అందుతు న్నాయి. అధికార పార్టీకి చెందిన అభ్యర్థుల బెదిరింపులు, దూషణలు తట్టుకోలేకపోతున్నా మని ఈసీకి కొందరు అధికారులు ఫిర్యాదు చేశారు. కౌంటింగ్ వరకు విధులు నిర్వహించే పరిస్థితి లేదంటూ ఈసీకి మొరపెట్టుకున్నారు. ఆర్వో బాధ్యతల నుంచి తమను తప్పించాలం టూ వేడుకుంటున్నారు.

# వైసీపీ గూండాలను కఠినంగా శిక్షించాలి

**- కేశినేని శివనాథ్ (చిన్ని) డిమాండ్**

**- వైసీపీ కార్యకర్తల దాడిలో గాయపడిన వారికి పరామర్శ**



విజయవాడ (చైతన్యరథం) : పశ్చిమ నియోజకవర్గంలో పోలింగ్ రోజు వైసిపి గుండాల దాడిలో గాయలపాలైన టిడిపి కార్యకర్త గెడ్డం జయచంద్ర, పోలింగ్ బూత్ ఏజెంట్స్ మువ్వ విజయశ్రీ, జాన్, కోటి శ్రీనులను టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ శుక్రవారం విడివిడిగా వాళ్ల స్వగృహంలో కలిసి పరామర్శించారు. భవానీపురం 42వ డివిజన్ వైసిపి కార్పొరేటర్ చైతన్య రెడ్డి, ఆమె భర్త ప్రసాద్ రెడ్డి అనుచరులు తన ఓటు వేయటానికి వెళుతున్నటిడిపి కార్యకర్త గెడ్డం జయచంద్రను దొంగ ఓటు వేయటానికి వచ్చాడనే సాకుతో దాడి చేశారు. ఈ దాడిలో జయచంద్రకు ముక్కు విరగటంతో ఆపరేషన్ చేయాల్సి వచ్చింది. అలాగే అదే డివిజన్ లో బూత్ ఏజెంట్స్ గా పనిచేసి...వైసీపీ గుండాల చేతిలో గాయపడిన జిల్లా తెలుగు మహిళా సంఘం కార్యదర్శి మువ్వవిజయశ్రీ, ఆమె భర్త జాన్ ను కలిసి ధైర్యం చెప్పారు. దొంగ ఓట్లు పడకుండా అడ్డకుంటున్నామనే కారణంతో మహిళనని కూడా చూడకుండా జుట్టు పట్టి లాగి కిందపడేశారని, అడ్డుకోవటానికి వచ్చిన తన భర్త జాన్ పై కూడా దాడి చేశారని చెప్పి కన్నీటి పర్యంతం చెందారు. ఇక 50వ డివిజన్ లో దాడికి గురైన బూత్ ఏజెంట్ కోటి శ్రీను ను కూడా కలిసి జరిగిన దారుణాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.. బాధితులకి న్యాయం జరిగేలా చూస్తానని మాట ఇచ్చారు. ఈ దాడులకి పాల్పడిన వైసిపి అసాంఘిక శక్తులపై పోలీసులు తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. వైసిసి రౌడీమూకలు దాడికి పాల్పడినట్లు వీడియోలు వున్నా ఇంకా అదుపులోకి ఎందుకు తీసుకోలేదో పోలీసులు సమాధానం చెప్పాలన్నారు. స్థానిక పోలీసులు సరైన రీతిలో చర్యలు తీసుకోకపోతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతామని....తమ పార్టీవారిపై దాడి చేసిన వైసీపీ గుండాలను కఠినంగా శిక్షించేవరకు ఈ విషయాన్ని విడిచిపెట్టనని కేశినేని శివనాథ్ అన్నారు.

ఈ కార్యక్రమంలో 42వ డివిజన్ ప్రెసిడెంట్ ముదిరాజ్ శివాజీ, 41వ డివిజన్ ప్రెసిడెంట్ పత్తి నాగేశ్వరరావు, 40వ డివిజన్ ప్రెసిడెంట్ చిన్న అబ్బయ్య, మాజీ కార్పొరేటర్ ఏదుపాటి రామయ్య, 50వ డివిజన్ ప్రెసిడెంట్ గంగాధర రెడ్డి, 51వ డివిజన్ ప్రెసిడెంట్ కుంచం దుర్గారావులతో పాటు టిడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఇంకా వైకాపా నేతల గుప్పిట్లోనే ఇసుక రీచ్‌లు

**-జిల్లా తెదేపా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్**



పెదకూరపాడు (చైతన్యరథం): ఇసుక రీచ్ లలో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలను అడ్డుకోవాలని, అనుమతి లేని ఇసుక రీచ్లను నిలుపదల చేసి ఎన్జీటీ ఆదే శాలను అమలు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసినా జిల్లాలో ఇసుక రీచ్లు ఇంకా వైకాపా నేతల గుప్పిట్లోనే ఉన్నాయని యధేశ్చగా ఇసుక అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్నా అధికారులు అడ్డుకోలేక పోతున్నారని తెదేపా జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ ధ్వజమెత్తారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం అనుమతిలేని ఇసుక రీచ్లను నిలుపదల చేయాల్సి ఉన్నా పెదకూరపాడు నియోజవర్గంలో కొన్ని ఇసుక రీచ్లో అర్ధరాత్రులు అక్రమంగా వైకాపా నేతల ఆధ్వర్యంలో ఇసుక తరలిస్తున్నారు. వైకుంఠపురంలో ఉన్న నిల్వ యార్డులోని ఇసుక రాత్రికి రాత్రే మాయమవుతుంది. ఇంత బాహాటంగా జరుగుతున్నా అధికారులు ఇసుక మాఫియాను అడ్డుకోక పోవడంపై పలు అనుమానాలకు తావిస్తుంది వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇసుక రీచ్లో నిబంధనలకు వ్యతిరేకంగా తవ్వకాలు చేస్తూ రూ. వందల కోట్లు అక్రమ సంపాదన ఆర్జించారు. వారికి అధికారులు కూడా అంటకాగి ఇసుక అక్రమ రవాణాకు సహకరించారు. ఎన్నికల కోడ్ వచ్చిన తరువాత కూడా వారి అక్రమార్జన కొనసాగింది ఇప్పుడు సుప్రీం కోర్టు ఆదేశాలు ఉన్నా ఆగడం లేదు జనం కళ్లుగప్పి ఇసుక అక్రమ రవాణా చేస్తున్నవారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోతే తెదేపా తరుపున ఉద్యమానికి సిద్ధంగా ఉన్నామని కొమ్మాలపాటి హెచ్చరించారు.

# జీవీ విజయాన్ని కాంక్షిస్తూ బాజిబాబా దర్గాలో దువా ప్రార్థన

**- పాల్గొన్న మైనారిటీ నాయకులు**



గుంటూరు (చైతన్యరథం): ఎన్నికల్లో వినుకొండ కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు, ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయులు అత్యధిక మెజారిటీతో విజయం సాధించాలని కాంక్షిస్తూ శుక్రవారం పెదకాకాని బాజీబాబా దర్గాలో ప్రత్యేక దువా ప్రార్థనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మైనారిటీ నాయకులు పాల్గొని అల్లాను ప్రార్థించారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో ఆగిన అభివృద్ధి తిరిగి ప్రారంభం కావాలని, అమరావతి రాజధాని నిర్మాణం జరగాలని కోరుకున్నట్లు వారు తెలిపారు. పేదల పెన్నిధి జీవీ ఆంజనేయులు ఎమ్మెల్యేలగా అత్యధిక మెజారిటీ సాధించి కూటమి ప్రభుత్వంలో మంత్రి కావాలని దర్గాలో దువా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ జానీ, మైనార్టీ నాయకులు అహ్మద్ సన, జిల్లా తెలుగు యువత సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ ఫరూక్, పట్టణ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు షేక్ ఖాజ, మైనార్టీ నాయకులు రఫీ, అహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# కేశినేని శివనాథ్‌ను కలిసిన నందిగామ పార్టీ నాయకులు



విజయవాడ (చైతన్యరథం) : నందిగామ పట్టణంలోని 9వ వార్డ్, చందర్లపాడు మండలం, వీర్లపాడు మండలం వి.అన్నవరం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్‌ను మర్యాద పూర్వకంగా గురునానక్ కాలనీ లోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో శుక్రవారం కలిశారు. వీరందరితో కేశినేని శివనాథ్ ప్రత్యేకంగా మట్లాడారు. అనంతరం మాజీ ఎ.ఎమ్.సి చైర్మన్ కోట వీరబాబు, చందర్లపాడు మండల పార్టీ అధ్యక్షుడు మేకల సుధాకర్, సీనియర్ నాయకులు మన్నెం పూర్ణచంద్రరావు, మాజీ పి.ఎ.సి.ఎస్. అధ్యక్షులు కోట దశరధయ్యలను సన్మానించారు. ఎన్నికల్లో కష్టపడి పార్టీ కోసం పనిచేసినందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే చందర్లపాడు, వీర్లపాడు మండలాల్లో జరిగిన ఎన్నికల సరళి గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే కౌంటింగ్ రోజు కూడా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాల్లో సలహాలు, సూచనలు కేశినేని శివనాథ్ అందించారు. ఈ కార్యక్రమంలో నందిగామ పట్టణ పార్టీ అధ్యక్షుడు ఏచూరి రాము, సమన్వయ కమిటీ సభ్యుడు బొదల రామకృష్ణ, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు చింతోటి మౌళి, ఐ.టి.డి.పి నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎమ్.వెంకటేశ్వరరావు, తెలుగుదేశం నాయకులు గొట్టిపూర్ణ, మహంకాళి కోటి,ఎన్.మోహన్ రావు, దొండపాటి పాపారావులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సిగ్గుతో తలవంచుకోవాలి

**- టెన్త్ విద్యార్థినిపై తరగతి గదిలోనే అత్యాచారమా?**

**- జగన్‌రెడ్డిపై షర్మిల విమర్శలు**

అమరావతి: ఏలూరు జిల్లాలో ఓ పదో తరగతి బాలికపై తరగతి గదిలోనే అత్యాచారం జరిగిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటన నేపథ్యంలో, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల ధ్వజమెత్తారు. లండన్ వీధుల్లో పార్లుదండాల మధ్య విహరిస్తున్న జగన్‌కు ఇక్కడి ఆర్తనాదాలు, హాహాకారాలు వినపడవని విమర్శించారు. పదోతరగతి విద్యార్థినిపై తరగతి గదిలోనే అత్యాచారం జరిగిన సంఘటన రాష్ట్రంలో మహిళలకు ఏ మాత్రం భద్రత లేదని నిరూపిస్తోందన్నారు. నా అక్కలు, నా చెల్లెమ్మలు, నా తల్లులు, నా అవ్వలు అంటూ జబ్బలు చరిచి మైకుల ముందు గొంతు చించుకుని మొసలి కన్నీరు, ఫేక్ ప్రేమలు నటించే ముఖ్యమంత్రి గారూ... మన రాష్ట్రంలో, మీ పాలనలో మహిళల భద్రతకు, మహిళల బతుకులకు పట్టిన పీడ గురించి దేశమంతా చెప్పుకుంటోంది. రాష్ట్రానికి ఈ అత్యున్నత ర్యాంకులు రావాల్సిన వాటిలో రావు.. ఇలాంటి నేరాలు, ఘోరాల్లో మాత్రం వస్తాయి. మీరు, మీ మహిళా మంత్రులు, నాయకురాళ్లు సిగ్గుతో తలవంచుకోవాలని షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు.



# రాష్ట్రంపై 'రెమాల్' ప్రభావం ఉండదు

అమరావతి: పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం 24 గంటల్లో తుపానుగా మారే అవకాశం ఉందని విశాఖ వాతావరణశాఖ అధికారులు శుక్రవారం తెలిపారు.

ఈ తుపానుకు 'రేమాల్' గా నామకరణం చేసినట్లు వెల్లడించారు. అది ఈశాన్య దిశగా కదిలి బంగ్లాదేశ్ వద్ద 27వ తేదీ అర్ధరాత్రి దాటాక తీరం దాటే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఒడిశా, బంగాల్, బంగ్లాదేశ్‌పై తుపాను ప్రభావం ఉంటుందని తెలిపారు. మధ్య బంగాళాఖాతంలో సముద్రం అటుపోట్లకు గురయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో మత్స్యకారులెవరూ వేటకు వెళ్లొద్దని సూచించారు. అన్ని పోర్టుల్లో ప్రమాద హెచ్చరికలు జారీ చేసినట్లు విశాఖ వాతావరణశాఖ అధికారి డాక్టర్ సునంద తెలిపారు. తుపాను ప్రభావం రాష్ట్రంపై ఉండదని, అత్యధిక ఉష్ణోగ్రతలు కొనసాగుతాయని వివరించారు. తుపాను ప్రభావంతో రుతుపవనాలు వేగంగా కదులుతున్నాయని వాతావరణశాఖ పేర్కొంది. నైరుతి రుతుపవనాలు శ్రీలంక వరకు విస్తరించాయని వెల్లడించింది.



# పోలవరం పునరావాస బాధితుడి ఆత్మహత్యాయత్నం

రాజమహేంద్రవరం: తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరంలోని పోలవరం ప్రాజెక్టు కార్యాలయం వద్ద పోలవరం పునరావాస బాధితుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే గమనించిన అక్కడి సిబ్బంది అతడిని రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బాధితుడి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉంది. బాధిత రైతును దేవీపట్నంకు చెందిన ఉండమట్ల సీతారామయ్య(15)గా గుర్తించారు. ఏళ్ల తరబడి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా తనకు పరిహారం, ఆర్ అండ్ ఆర్ ఇవ్వలేదని విసుగు చెందిన బాధితుడు ఆత్మహత్యకు యత్నించినట్లు సమాచారం.

చైతన్యరథం

# పాకిస్థాన్ ఆందోళనలకు నేనే కారణం: ప్రధాని మోదీ



ఢిల్లీ: దాయాది పాకిస్థాన్ ఆందోళనలకు ప్రధాన కారణం తానేనని అన్నారు ప్రధానమంత్రి నరేంద్రమోదీ. ఆ దేశం ఎంత శక్తిమంతమైందో తాను స్వయంగా అక్కడికి వెళ్లి పరిశీలించానని అన్నారు. ఈసందర్భంగా పొరుగుదేశాన్ని ఉద్దేశిస్తూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలకు గట్టి కౌంటర్ ఇచ్చారు. పాక్ వద్ద అణుబాంబులు ఉన్నాయని, ఆ దేశాన్ని భారత్ గౌరవించాలంటూ ఇటీవల కాంగ్రెస్ నేత మణిశంకర్ అయ్యర్ చేసిన వ్యాఖ్యలు దేశ రాజకీయాల్లో దుమారం రేపిన సంగతి తెలిసిందే. తాజాగా ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యవహారంపై మోదీ మరోసారి స్పందించారు. ఈసందర్భంగా 2015లో తన లాహోర్ పర్యటనను గుర్తుచేసుకున్నారు. "నేను వ్యక్తిగతంగా పాకిస్థాన్ వెళ్లి ఆ దేశం ఎంత శక్తిమంతమైందో పరిశీలించాను. నేను లాహోర్‌లో పర్యటించినప్పుడు ఓ జర్నలిస్టు మాట్లాడుతూ... వీసా లేకుండా తమ దేశానికి ఎలా వచ్చానని ఆశ్చర్యం వ్యక్తంచేశారు.

'ఒకానొక సమయంలో ఇది మా భారత్‌లో భాగమే కదా" అని అప్పుడు నేను వారితో అన్నాను. ఈ మధ్య పాక్ ప్రభుత్వం ఆందోళనలో ఉంది. దానికి నేను కూడా ఓ మూలకారణమని నాకు తెలుసు. వారు ఆందోళన చేయడంలో అర్థం ఉంది. కానీ, మన దేశంలోనూ కొంతమంది వ్యక్తులు (కాంగ్రెస్ నేతలను ఉద్దేశిస్తూ) దాయాదిపై సానుభూతి చూపిస్తున్నారు. ముంబయి పేలుళ్లకు పాల్పడిన కసబ్ మనవాడేనంటూ మరో నేత అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు విన్నప్పుడు సిగ్గుతో తల కొట్టేసినట్లు అవుతుంది" అని మోదీ హస్తం పార్టీపై విమర్శలు గుప్పించారు. ఇక నిన్న పంజాబ్‌లోని పటియాలా సభలో ప్రధాని మాట్లాడుతూ... కర్తార్‌పుర్ సాహిబ్ గురుద్వారాపై వ్యాఖ్యలు చేశారు. 1911 యుద్ధంలో 90,000 మందికి పైగా పాక్ సైనికులు భారత్‌కు లొంగిపోయారని, అప్పుడు తాను అధికారంలో ఉండి ఉంటే ఆ సైనికులను విడుదల చేసే ముందు పాక్ నుంచి కర్తార్‌పుర్ సాహిబ్‌ను వెనక్కి తీసుకునేవాడినని మోదీ అన్నారు. 2015 డిసెంబరు 25న అఫ్గానిస్థాన్ పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ తిరిగొస్తూ లాహోర్‌లో ఆకస్మికంగా దిగిన సంగతి తెలిసిందే. ఆ రోజు నాటి ప్రధాని నవాజ్ షరీఫ్ పుట్టినరోజు కావడంతో ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. 2004 తర్వాత ఓ భారత ప్రధాని దాయాది దేశంలో అడుగుపెట్టడం అదే తొలిసారి.

# తమిళనాడులో గూగుల్ పిక్సెల్ ఫోన్ల తయారీ: సీఎం స్టాలిన్



చెన్నై: గూగుల్ పిక్సెల్ స్మార్ట్‌ఫోన్లను తమ రాష్ట్రంలోనే తయారీ చేయనున్నట్లు తమిళనాడు సీఎం స్టాలిన్ వెల్లడించారు. చెన్నై సమీపంలో ఉన్న కంపెనీలో ఆ ఫోన్లను ఉత్పత్తి చేయను న్నారు. ఇప్పటికే శాంసంగ్, యాపిల్ స్మార్ట్‌ఫో న్లను రాష్ట్రంలో ఉత్పత్తి చేస్తున్నారు. రాష్ట్ర పరిశ్ర మల మంత్రి టీఆర్బీ రాజా ఇటీవల అమెరికా లోని గూగుల్ హెడ్‌క్వార్టర్స్‌కు వెళ్లారని, ఫాక్స్‌కాన్ కంపెనీ అధికారులు కూడా ఉన్నారని, తమిళనాడులో వ్యాపారాన్ని విస్తరించాలన్న అంశంపై చర్చలు జరిగినట్లు సీఎం స్టాలిన్ తెలిపారు. ఆ చర్చల ఫలితంగానే గూగుల్ అధికారులు తమిళనాడులో గూగుల్ పిక్సెల్ సెల్‌ఫోన్ల తయారీ యూనిట్‌ను ప్రారంభించేందుకు అంగీకరించినట్లు సీఎం స్టాలిన్ వెల్ల డించారు. గూగుల్ సంస్థకు చెందిన అధికారులు చెన్నైలో స్టాలిన్‌ను కలిశారు. ఈ కంపెనీ వల్ల రాష్ట్రంలోని ఐటీ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఆయన చెప్పారు.

# నేడు ఆరో దశ పోలింగ్

## - 58 స్థానాల్లో పోలింగ్



ఢిల్లీ: దేశవ్యాప్తంగా జరుగుతున్న సాధారణ ఎన్నికల్లో భాగంగా ఈరోజు ఆరో దశ పోలింగ్ జరగనుంది. ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 58 స్థానాల్లో ఓటింగ్ జరగనుంది. ఢిల్లీ, హర్యానాలోని అన్ని స్థానాల్లోనూ ఈ దశలోనే ఓటర్లు తీర్పునివ్వబోతున్నారు. గత ఎన్నికల్లో ఈ రెండు రాష్ట్రాల్లో అన్ని స్థానాలను బీజేపీ గెలుచుకుంది. అయితే ఈసారి కాంగ్రెస్, ఆప్ పొత్తు పెట్టుకోవడంతో పోటీ రసవత్తరంగా మారింది. కాంగ్రెస్ పార్టీ తరపున యువ నాయకుడు కన్హయ్య కుమార్ ఈశాన్య ఢిల్లీ నుండి పోటీ చేస్తున్నారు. బీహారీలు ఎక్కువగా ఉండే నియోజకవర్గంలో బీహార్‌కు చెందని కన్హయ్యకుమార్ పోటీ చేస్తుండడం గమనార్హం. ఇక ఈ దశలో ఉత్తర ప్రదేశ్‌లో 14 స్థానాల్లో ఓటింగ్ జరగనుంది. ఈ దఫాలో సుల్తాన్ పుర్ నుండి మేనకా గాంధీ బరిలో ఉండగా...గతంలో అఖిలేష్‌కుమార్ యాదవ్ పోటీ చేసిన అజంగఢ్‌లో కూడా దఫాలో పోలింగ్ జరుగుతుంది. ఈ 14 నియోజకవర్గాల్లో గత ఎన్నికల్లో 11 నియోజకవర్గాల్లో బీజేపీ గెలవగా 3 నియోజకవర్గాల్లో బీఎస్పీ గెలిచింది. ఇక బీహార్‌లో ఎనిమిది, బెంగాల్లో ఎనిమిది, ఒడిస్సాలో ఆరు, జార్ఖండ్‌లో నాలుగు, జమ్ము కాశ్మీర్‌లో ఒక స్థానంలో పోలింగ్ జరగనుంది. ఇప్పటి వరకు 428 స్థానాలకు ఓటింగ్ ప్రక్రియ పూర్తయింది.

**బరిలో ప్రముఖులు**

ఆరో దశ ఎన్నికల్లో ఓటర్ల తీర్పును కోరబో తున్న ప్రముఖుల్లో ధర్మేంద్ర ప్రధాన్ (సంబల్‌పుర్- ఒడిశా), మనోజ్ తివారీ (భాజపా), మేనకా గాంధీ (భాజపా-ఉత్తరప్రదేశ్), కన్హయ కుమార్ (కాంగ్రెస్-ఈశాన్య దిల్లీ), మెహబూబా ముఫ్తీ (పీడీపీ- అనంతనాగ్-రాజౌరీ), భాజపా నేత అభిజీత్ గంగోపాధ్యాయ (తమ్లుక్, బెంగాల్) తదితరులు ఉన్నారు. భాజపా నుంచి హరియా 'జాలో మనోహర్‌లాల్ ఖట్టర్ (కర్నాల్), నవీన్‌జిం దాల్ (కురుక్షేత్ర), రావ్ ఇంద్రజీత్ సింగ్ (గురుగ్రామ్) కూడా ప్రజాతీర్పును కోరుతున్నారు.

# హనీ ట్రాప్‌తో చంపి..

# ఆ తర్వాత చర్మాన్ని వలిచి..!

## - బంగ్లాదేశ్ ఎంపీ హత్య ఘటనలో దారుణాలు



కోల్‌కతా: చికిత్స కోసం పశ్చిమ బెంగాల్‌కు వచ్చి హత్యకు గురైన బంగ్లాదేశ్ ఎంపీ మహమ్మద్ అన్వర్ ఉల్ అనర్ కేసులో మరిన్ని దారుణాలు వెలుగులోకి వస్తున్నాయి. ఓ మహిళతో ఆయనను వలపు వలలోకి లాగి హత్య చేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కేసులో బంగ్లాదేశ్ నుంచి వచ్చిన ఓ అక్రమ వలసదారుడిని కోల్‌కతా పోలీసులు అరెస్టు చేశారు. హత్య అనంతరం మృతదేహాన్ని అదృశ్యం చేసేందుకు నిందితులు దారుణంగా ప్రవర్తించారని తెలుస్తోంది. పై చర్మాన్ని ఒలిచి... ముక్కలుగా నరికినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అన్వర్ హత్య కేసులో సీసీటీవీ దృశ్యాలను పోలీసులు పరిశీలించారు. అమెరికాలో నివసించే ఓ మిత్రుడు అద్దెకు తీసుకున్న టౌన్‌హాల్ ప్రాంతంలోని అపార్ట్‌మెంట్‌లోకి ఇద్దరు పురుషులు, ఒక మహిళతో కలిసి వెళ్లిన ఆయన.. ఆ తర్వాత తిరిగిరాలేదని గుర్తించారు. "బంగ్లా ఎంపీని ఓ మహిళతో హనీట్రాప్ చేయించి ఆ అపార్ట్‌మెంట్‌లోకి రప్పించి ఉంటారని ప్రాథమికంగా తెలుస్తోంది. మృతుడి స్నేహితుడికి ఆ మహిళ సన్నిహితురాలే. ఫ్లాట్‌లోకి వెళ్లగానే ఆయనను హత్య చేసి ఉంటారని అనుమానిస్తున్నాం" అని బెంగాల్ సీఐడీ అధికారి ఒకరు వెల్లడించారు. ఇప్పటి వరకు ఉన్న ఆధారాలను పరిశీలిస్తే ఎంపీని గొంతుసులిమి చంపినట్లు తెలుస్తోందని పోలీసులు చెబుతున్నారు. ఆ తర్వాత ఆయన మృతదేహాన్ని ముక్కలుగా నరికి ఉంటారని బావిస్తున్నారు. "ఆయన చర్మాన్ని వేరు చేశారు. దుర్వాసన రాకుండా ఉండేందుకు శరీర భాగాలకు పసుపు కలిపి పెట్టినట్లుగా అనిపిస్తోంది. కొన్ని భాగాలను ఫ్రిజ్‌లో పెట్టినట్లు ప్రాథమికంగా నిర్ధారించాం. అక్కడి నుంచి నమూనాలను సేకరించాం. ఎంపీ శరీర భాగాలను ప్లాస్టిక్ బ్యాగుల్లో తీసుకుని వివిధ ప్రదేశాల్లో పడేసి ఉంటారు" అని పోలీసులు తెలిపారు. ఈ కేసులో బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా భారత్‌లోకి వచ్చిన వలసదారు జిహాద్ హవల్దార్‌ను పోలీసులు ముంబయిలో అరెస్టు చేశారు. ఈ ఘోరంలో అతడు కీలక పాత్ర పోషించినట్లు పోలీసులు తెలిపారు. "ఎంపీని హత్య చేసి ఆయన మృతదేహాన్ని గుర్తించడానికి వీల్లేకుండా ఛిద్రం చేసినట్లు నిందితుడు హవల్దార్ అంగీకరించాడు. ఈ ఘటన వెనుక ప్రధాన సూత్రధారి బంగ్లాదేశ్ సంతతికి చెందిన అమెరికా పౌరుడు అక్తరుజమాన్ (ఇతను ఎంపీ పాత స్నేహితుడు) అని బయటపెట్టాడు. అతడి ఆదేశాలతోనే తాను ఈ పనిచేసినట్లు విచారణలో చెప్పాడు" అని సీఐడీ వర్గాలు వెల్లడించాయి. మహమ్మద్ అనర్ మే 12న కోల్‌కతా శివారులో ఉన్న తన స్నేహితుడి ఇంట్లో బస చేశారు. ఆ మరుసటి రోజు పని ఉందని బయటకు వెళ్లిన ఆయన తిరిగి రాలేదు. ఎంపీ కోసం పోలీసులు విస్తృతంగా గాలించగా. వారం తర్వాత హత్య విషయం వెలుగులోకి వచ్చింది.

# ఎన్నికల మధ్యలో ఈసీని అలా ఆదేశించలేం: సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికలు మధ్యలో ఉన్నందున ఓటింగ్‌కు సంబంధించిన తుది సమాచారాన్ని పోలింగ్ కేంద్రాల వారిగా వెబ్‌సైట్‌లో ఉంచేలా ఎన్నికల సంఘాన్ని తాము ఆదేశించలేమని సుప్రీంకోర్టు శుక్రవారంనాడు స్పష్టం చేసింది. ఇందుకు ఈసీ భారీ స్థాయిలో మానవ వనరులను సమకూర్చుకోవాల్సి ఉంటుందని అభిప్రాయపడింది. ఇప్పటికే ఐదు విడతల పోలింగ్ పూర్తయి మరో రెండు విడతలతో పోలింగ్ పూర్తికావాల్సి ఉన్నందున అలాంటి ఆదేశాలు తాము ఇవ్వలేమని న్యాయమూర్తులు దీపంకర్ దత్తా, సతీష్ చంద్ర శర్మతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రజాస్వామ్య సంస్కరణల సంఘం దాఖలు చేసిన ఈ అంశంపై ఎన్నికలు పూర్తయిన తర్వాత రెగ్యులర్ బెంచ్ విచారణ చేస్తుందని తెలిపింది

"పోలింగ్ జరిగిన 48 గంటల్లోగా ప్రతి పోలింగ్ స్టేషన్‌లో ఎన్ని ఓట్లు పోలయ్యాయనే అంశంపై బూత్ ఓటర్ల డాటాను ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో ఉంచేలా ఆదేశించాలని తమ పిటిషన్‌లో సుప్రీంకోర్టును ఏడీఆర్ కోరింది. తాత్కాలిక ఆదేశాలు ఇవ్వాలని కోరింది. దీనిపై ధర్మాసనం తీర్పును వెలువరిస్తూ, అలాంటి ఆదేశాలు ఇవ్వలేమని, బూత్ డాటాను అప్‌లోడ్ చేయడం వల్ల ఓటర్లు అయోమయానికి లోనయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఇదే అంశంపై మరో పిటిషన్ కూడా 2019 నుంచి పెండింగ్‌లో ఉన్నట్టు కోర్టు ధర్మాసనం తెలిపింది.

దీనికి ముందు, ఏడీఆర్ పిటిషన్‌పై వారం రోజుల్లోగా స్పందన తెలియజేయాలని మే 17న ఈసీని సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశించింది. అయితే పిటిషన్‌దారు డిమాండ్‌ను ఈసీ వ్యతిరేకించింది. ఇలా సమాచారం ప్రచురిస్తే ఎన్నికల ప్రక్రియకు హాని కలుగుతుందని, యంత్రాంగం గంగదరోళానికి గురవుతుందని వివరణ ఇచ్చింది.ఒక పోలింగ్ కేంద్రంలో ఎన్ని ఓట్లు పోల్ అయ్యాయో తెలియజేసే ఫామ్ 17(సి)ని బయటపెట్టాలని చట్టంలో ఎక్కడా లేదని గుర్తు చేసింది.

# ఉత్తరాదిన భానుడి ప్రతాపం.. వడదెబ్బ కారణంగా 12 మంది మృతి



దేశవ్యాప్తంగా భనుడు ప్రతాపం చూపిస్తున్నాడు. చాలా రాష్ట్రాల్లో ఎండ తీవ్రత విపరీతంగా ఉంటోంది. సాధారణం కంటే ఎక్కువగానే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో ఉక్కపోతకు ప్రజలు అల్లాడిపోతున్నారు. ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే జంకుతున్నారు. ఉత్తరాది రాష్ట్రాల్లో సూర్యుడు భగభగ మండుతున్నాడు. పంజాబ్, హర్యానా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో కనీసం 16 ప్రాంతాల్లో గురువారం గరిష్ఠ ఉష్ణోగ్రత 45 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగానే నమోదయ్యాయి. దీంతో ఆయా ప్రాంతాల్లో తీవ్రమైన వడగాలులు వీచాయి. ఈ వడదెబ్బకు ప్రజలు పిట్టల్లా రాలిపోతున్నారు.

ఇక ఎడారి రాష్ట్రం రాజస్థాన్‌లో గురువారం గరిష్ఠంగా 48.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో తీవ్రమైన వడగాల్పులకు రాష్ట్రంలో వారం రోజుల వ్యవధిలో వడదెబ్బ తగిలి ఏకంగా 12 మంది మరణించినట్లు అధికారులు శుక్రవారం తెలిపారు. జలోర్‌లో నలుగురు, బార్మర్‌లో ఇద్దరు మరణించారు. అల్వార్, భిల్వారా, బలోత్రా, జైసల్మేర్‌లలో తీవ్రమైన వేడిగాలులు ప్రజల ప్రాణాలను బలితీసుకున్నాయి. రాష్ట్రంలో వడదెబ్బకు చాలా మంది అనారోగ్యానికి గురవుతున్నట్లు అధికారులు తెలిపారు. అంతేకాకుండా ఇటీవలే అనుమానాస్పదంగా మృతి చెందిన కొందరిలో వడదెబ్బ లక్షణాలు కనిపించాయన్నారు. రానున్న మూడు రోజులపాటు రాష్ట్రంలో హీట్‌వేవ్స్ కొనసాగుతాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది.రాజస్థాన్‌తోపాటు దేశంలోని పలు ప్రాంతాల్లో మరో ఐదు రోజుల పాటు హీట్‌వేవ్స్ కొనసాగుతాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. పంజాబ్, హర్యానా, చండీగఢ్, గుజరాత్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, జమ్మూలోని కొన్ని ఏరియాల్లో హీట్‌వేవ్స్ కొనసాగనున్నట్లు ఐఎండీ పేర్కొంది.